ప్రజల్లో పెరిగిన భక్తిభావం

• మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవంలో పాల్గొన్న మాజీమ ంత్రిని రంజన్‌రెడ్డి

గోపాల్‌పేట, ఏప్రిల్ 1 : గ్రామాల్లో ఆలయాల నిర్మాణం ప్రజల్లో పెరిగిన భక్తికి, సంస్కృతికి నిదర్శనమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. రేవల్లి మండలంలోని కేశంపేట పాత తండాలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయంలో సోమవారం ఆంజనేయ స్వామి విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఆయన వెంట ఎంపీపీ సేనాపతి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు అడ్డాకుల తిరుపతి యాదవ్, గ్రామ అధ్యక్షుడు మణ్యెం నాయక్, మాజీ సర్పంచులు గౌడనాయక్, శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మారెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎండీ మతీన్ బీఆర్ ఎస్ నాయకులు బొల్లెద్దుల బాల్‌రాజు, తిరుపతయ్యగౌడ్, కాశీనాథ్, మనేశ్ బాబు, నాగరాజు, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ రక్షితా మూర్తి

• గద్వాల ఎస్పీ రితిరాజ్

గద్వాల అర్బన్, ఏప్రిల్ 1: బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని ఎస్పీ రితిరాజ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 6 ఫిర్యాదులు అందాయి. ఎస్పీ బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి ఆయా పోలీస్ స్టేషన్ అధికారులకు బాధితుల సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. బాధితులకు సంబంధించి కేసుల్లో పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు.

పోలీస్ ప్రజావాణికి 4 ఫిర్యాదులు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 1 : జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణిలో 4 ఫిర్యాదులు అందాయని ఎస్పీ రక్షితా మూర్తి అన్నారు. ముందుగా ఫిర్యాదుదారులతో ఆమె మాట్లాడి సమస్యలను విని వాటిని చట్టపరంగా , న్యాయపరంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పరస్పర గొడవలు 1, భూతగాదా ఫిర్యాదులు 3 మొత్తం 4 ఫిర్యాదులు అందాయని ఆమె చెప్పారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

పెబ్బేరు, ఏప్రిల్ 1: రాష్ట్ర స్థాయి ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో పెబ్బేరులోని మాస్టర్ మైండ్స్ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. మ్యాథ్స్, సైన్స్, రీజనింగ్ విభాగాల్లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలతో పాటు పలు ర్యాంకులు సాధించినట్లు కరెస్పాండెంట్ లావణ్యారంగారెడ్డి సోమవారం తెలిపారు. ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖుల తమ విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారని చెప్పారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నఅధి కారులు , ప్రజాప్రతినిధులు

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 1 : మండలంలోని షాపూర్, మానాజీపేట, ఉప్పర్‌పల్లి, గట్టుకాడిపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాసీల్దార్, ఎంపీడీవో, ఏవోలు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరిధాన్యాన్ని ప్రభుత్వం ఐకేపీల ద్వారా కొనుగోలు చేస్తుందని, అందుకని రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. రైతులకు కేంద్రాల వద్ద వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు, ఏపీఎం, గ్రామాల నాయకులు, రైతులు తదితరులు ఉన్నారు.

పాఠశాలకు వైట్‌మార్కర్ బోర్డుల విరాళం

వైట్ మార్కర్ బోర్డులుఅం దజేస్తున్న లింగారెడ్డి

రాజోళి, ఏప్రిల్ 1: ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులకు సహకారం అందిస్తూ మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా కృషి చేయాలని, అందుకు గ్రామస్తుల సహకారం ఎంతగానో అవసరమని రిటైర్డ్ ఆర్మీ లింగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల(మెయిన్)కు సోమవారం రూ.60వేలు విలువ చేసే 6 వైట్ మార్కర్ బోర్డ్‌లను విరాళంగా అందజేసినట్లు హెచ్ఎం సురేశ్ తెలిపారు. పాఠశాలకు ఆయన అందించిన సహకారానికి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గజేంద్రరెడ్డి, జ్యోతిప్రసన్న, ఉమ, కుసుమ పాల్గొన్నారు.

ఈవీఎంల పనితీరుపై అవగాహన ఉండాలి

• అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్

గద్వాల, ఏప్రిల్ 1 : పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఈవీఎంల పనితీరుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎంఏఎల్‌డీ కళాశాలలో సోమవారం ప్రిసైడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని ఎన్నికల సంఘం సూచనల మేరకు అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండి నియమాలను పాటిస్తూ ఎన్నికల సంఘం జారీ చేస్తున్న నూతన నిబంధనల ప్రకారం ఎన్నికలను నిర్వహించాలన్నారు. ఎన్నికల విధులపై నిర్లక్ష్యం వహించకూడదని పోలింగ్ సందర్భంగా నిర్వహించాల్సిన విధులపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. శిక్షణ పొందిన రోజు నుంచి పోలింగ్ ముగిసే వరకు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఎన్నికల విధులకు కేటాయించబడిన ఉద్యోగులు, సిబ్బంది ఎలాంటి పార్టీలు, అభ్యర్థులకు అనుబంధంగా ఉండకూడదన్నారు. పోలింగ్ రోజు, ముందు రోజు చేయాల్సిన పనులకు చెక్‌లిస్ట్ తయారు చేసుకొని అందుకు అనుగుణంగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 6గంటలకు మాక్ పోల్ నిర్వహించాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ప్రతిఒక్కరూ ఫారం-12 అందజేయాలన్నారు. ఈ సందర్భంగా పీవోలకు మాస్టర్ ట్రైనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించినట్లు చెప్పారు. సమావేశంలో అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులశి క్షణలో పాల్గొన్నఅద నపుకలె క్టర్ అపూర్వచౌహాన్

నిబద్ధతతో అందించే సేవలు గుర్తిండిపోతాయి..

ఉద్యోగులు నిబద్ధతతో ప్రజలకు అందించే సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయని అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్ అన్నారు. గద్వాల మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ అధికారిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన రాములును సోమవారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాములు శేషజీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.

శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నఅధి కారులు

పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి

ఎర్రవల్లి చౌరస్తా, ఏప్రిల్ 1: పీవో, ఏపీవోలు ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని గద్వాల ఆర్డీవో రాంచందర్ తెలిపారు. ఎర్రవల్లి చౌరస్తా ఏకశీల పాఠశాలలో అలంపూర్ రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో సోమవారం నుంచి గురువారం వరకు పీవో, ఏపీవో, పోపీవోలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో హాజరై మాట్లాడారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఈవీఎం యంత్రాల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. శిక్షణ పొందిన అధికారులు పోలింగ్‌బూత్‌లల్లో సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లతో నివృత్తి చేసుకోవాలన్నారు. శిక్షణ తరగతులను అర్థం చేసుకొని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, ఇదివరకు ఎన్నికల విధులు నిర్వర్తించిన వారుసైతం శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలను స్పష్టంగా తెలుసుకోవాలని, అప్పుడే ఎలాంటి తప్పులకు ఆస్కారం ఉండదన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ నందిని, మంజుల, అజిత్, ఆర్ఐ షఫీక్, అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రావొద్దు

• సీఎస్ శాంతికుమారి

• వీసీలో కలెక్టర్‌కు ఆదేశాలు

వనపర్తి, ఏప్రిల్ 1 : ఏ గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సీఎస్ శాంతికుమారి వీసీ ద్వారా కలెక్టర్లను ఆదేశించారు. కలెక్టరేట్‌లో వీసీ ద్వారా హైదరాబాద్ నుంచి సీఎస్ తాగునీటి సమస్య, ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం, పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, వేసవి వడగాల్పుల నుంచి రక్షణపై సోమవారం నిర్వహించిన సమీక్షలో కలెక్టర్,అదనపు కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రతి ఇంటికి సరిపడా తాగునీటిని అందించేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవడంతోపాటు అదనపు కలెక్టర్లకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. మండల స్థాయిలో ప్రత్యేక అధికారులు, గ్రామ స్థాయిలో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే సూక్ష్మ ప్రణాళిక రూపొందించి గ్రామం వారీగా చేపట్టాల్సిన చర్యల పై అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. జిల్లాలో మిషన్ భగీరథ నీళ్లు సరిపడా ఉన్నాయన్నారు. వాటిని ప్రణాళిక బద్ధంగా సరఫరా చేసే విధంగా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే గ్రామాల్లోని అన్ని చేతి పంపులు మరమ్మతులు చేయించడమే కాకుండా అవసరమైతే వ్యవసాయ బోర్లను లీజుకు తీసుకొని తాగునీరు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సౌకర్యాలతో ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందించుకొని అమలుచేస్తున్నామన్నారు. అదేవిధంగా పాఠశాలలో మౌలిక సదుపాయాలు, రిపేర్లు, నిర్వహణను పరిశీలించి ఇంజినీరింగ్ అధికారుల ద్వారా పనుల అంచనాలు సిద్ధం చేసి జూన్ 10 వతేదీలోగా మరమ్మతులు పూర్తి చేయించాలన్నారు.

వడదెబ్బ నుంచి రక్షణకు చర్యలు

ఏప్రిల్,మే నెలలో ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున జిల్లాలో ఏ ఒక్కరూ వడదెబ్బకు గురికాకుండా కార్యాచరణ చేపట్టాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. అన్ని ప్రాథమిక కేంద్రాల్లో వడదెబ్బకు వెంటనే చికిత్స అందించే విధంగా వసతులను సిద్ధం చేసుకోవాలన్నారు. వడదెబ్బకు తీసుకోవాల్సిన చర్యలపై రూపొందించిన వాల్‌పోస్టర్‌ను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. వడదెబ్బ, కొనుగోలు కేంద్రాలు, తాగునీటి తదితర సమస్యలపై ఫిర్యాదుల కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కంట్రోల్ రూం నెంబర్ 08545-220353,220351లకు ఫిర్యాదు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, ఎం.నగేశ్ ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వీసీలో పాల్గొన్నకలె క్టర్, జిల్లా అధికారులు

ధరల పట్టిక ఏర్పాటు చేయాలి

పెద్దమందడి, ఏప్రిల్ 1 : ప్రభుత్వ నిబంధనల మేరకు ఫర్టిలైజర్ దుకాణాల్లో ఎరువులు, విత్తనాలు విక్రయించాలని ఏవో సైదులుయాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ముందుగా దుకాణాల్లోని రికార్డులు, ఎరువులు, విత్తనాలు, మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫర్టిలైజర్ దుకాణాల్లో ధరల పట్టిక ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ నిబంధనల మేరకే ఎరువులు, మందులు విక్రయించాలన్నారు. అదేవిధంగా కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లు రసీదు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఫర్టిలైజర్ యజమానులు, తదితరులు ఉన్నారు.

బాలల హక్కులపై అవగాహన

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 1: మండలంలోని శాపూర్ గ్రామంలో ఉపాధిహామీ కూలీలకు సోమవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ రాజేశ్‌కుమార్ మాట్లాడారు. అనంతరం బాలల పరిరక్షణ విభాగం అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. బాలల కోసం ఉచితంగా ఏర్పాటు చేసిన చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్లు 1098112100181 అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఉపాధి కూలీలు ఉన్నారు.

బైక్ దొంగ అరెస్ట్

వడ్డేపల్లి, ఏప్రిల్ 1: అయిజకు చెందిన నవీన్ కుమార్‌రెడ్డి గతనెల 29వ తేదీన కొంకల స్టేజీలో బైక్ నిలిపి టిఫిన్ చేసి వచ్చి చూడగా తన బైక్ కనిపించకపోవడంతో శాంతినగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై సంతోష్ కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. బైక్‌కు అపహరించిన దొంగ బైక్‌ను శాంతినగర్‌లో ఒక మెకానిక్‌కు అమ్ముచూపగా.. శాంతినగర్ పోలీసులు అతన్ని పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. అతను రాయిచూరు జిల్లా ఎరగర మండలం అయిజ గ్రామానికి చెందిన కుర్వ వీరేశ్‌గా గుర్తించారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్సై సంతోష్ తెలిపారు.

యువకుడి అదృశ్యంపై కేసు నమోదు

అలంపూర్, ఏప్రిల్ 1: మండలంలోని బుక్కాపురం గ్రామానికి చెందిన యువకుడు డ్రైవర్ వృత్తి చేసుకునే బోయ మనోహర్(25) తాగుడుకు బానిసై నెలకిందట ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు అప్పటి నుంచి బంధువులు, స్నేహితుల ఇండ్ల వద్ద వెతికినా నేటివరకు ఆచూకీలేదని తండ్రి బోయ మద్దిలేటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అలంపూర్ ఎస్సై నాగరాజు తెలిపారు.

పది పరీక్షకు 14మంది గైర్హాజరు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 1 : జిల్లావ్యాప్తంగా కొనసాగుతున్న పదో తరగతి ఒకేషనల్ పరీక్షకు 14మంది గైర్హాజరైనట్లు జిల్లా పరీక్షల విభాగాధిపతి గణేశ్‌కుమార్ తెలిపారు. బాలికల పాఠశాలలో 158మంది విద్యార్థులకు గానూ 152మంది విద్యార్థులు హాజరు కాగా ఆరుగురు గైర్హాజరయ్యారు. బాలుర ఉన్నత పాఠశాలలో 166 మంది విద్యార్థులకు గానూ 164మంది హాజరు కాగా ఇద్దరు గైర్హాజరయ్యారు. కొత్తకోట ఉన్నత పాఠశాలలో 93 మందికి 93మంది విద్యార్థులు హాజరయ్యారు. పాన్‌గల్ ఉన్నత పాఠశాలలో 77మందికి గానూ 76మంది హాజరు కాగా ఒకరు గైర్హాజరయ్యారు. పెబ్బేరు బాలికల పాఠశాలలో 96మందికి గానూ 95 మంది హాజరై ఒకరు గైర్హాజరయ్యారు. ఖిల్లాఘణపురం బాలికల పాఠశాలలో 86మందికి 86మంది విద్యార్థులు, గోపాల్‌పేట పాఠశాలలో 102 మందికి గానూ 99 మంది హాజరు కాగా ముగ్గురు గైర్హాజరయ్యారు. ఆత్మకూర్ బాలుర పాఠశాలలో 79మందికి గానూ 78మంది హాజరు కాగా ఒకరూ గైర్హాజరైనట్లు ఆయన చెప్పారు.

రక్తదాన శిబిరం విజయవంతం

పెబ్బేరు, ఏప్రిల్ 1: రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శాఖాపురంలో సోమవారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. గ్రామానికి చెందిన న్యాయవాది గోవిందు తన మనవరాలు రిత్యా పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ దందాపై పోలీసుల కొరడా

రాజోళి, ఏప్రిల్ 1: మండల కేంద్రంలోని తుంగభద్రా నది తీరంలో 5ట్రాక్టర్లతో మట్టి, గండు ఇసుక తరలించేందుకు ఇసుకాసురులు ఆదివారం రాత్రి దిగే ప్రయత్నం చేశారు. నమ్మదగిన సమాచారంతో పోలీసులు గస్తీ నిర్వహించగా.. సోమవారం తెల్లవారుజామున ట్రాక్టర్లు నదిలో దిగుతుండగా అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు హెడ్‌కానిస్టేబుల్ భాస్కర్ పేర్కొన్నారు. అదుపులోకి తీసుకున్న ట్రాక్టర్లపై రూ.వేయి చొప్పున రుసుం విధిస్తూ వాహనాలను వదిలిపెట్టినట్లు తెలిపారు. అక్రమ దందాకు పాల్పడితే చర్యలు తప్పవని యజమానులను హెచ్చరించారు.

నిబంధనల మేరకు ధాన్యం తీసుకురావాలి

• అదనపు కలెక్టర్ శ్రీనివాసులు

గద్వాల, ఏప్రిల్ 1 : ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నిబంధనల మేరకు వరి ధాన్యం తీసుకురావాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. యాసంగిలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు గద్వాలలోని కలెక్టరేట్‌లో సోమవారం వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే ధాన్యం తేమ శాతం 17లోపు ఉండేలా చూసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని సేకరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 62ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తారని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనికి సంబంధిత శాఖ అధికారులు సహకరించాలన్నారు. రైతులు తమ పొలాల వద్ద ఆర బెట్టిన ధాన్యం సంబంధిత ఏఈవోలు పరిశీలించాక టోకెన్ రాసిఇవ్వాలని ఆదేశించారు. ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి తూకం చేయించుకోవాలన్నారు. క్వింటాళ్లకు కనీస మద్దతు ధర గ్రేడ్-ఏ-రకానికి రూ.2,203, సాధారణ రకానికి రూ.2,183 చెల్లించనున్నట్లు తెలిపారు. రైతులు ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరిచి, ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చేలా చూడాలన్నారు. ధాన్యం తూకం వేసిన తర్వాత రైతులు కొనుగోలు రసీదు పొందాలన్నారు. సమావేశంలో ఆర్డీవో నర్సింగరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి గోవింద్‌నాయక్, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు, ఏవో, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్నఅద నపుకలె క్టర్‌శ్రీని వాసులు

కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

వనపర్తి, ఏప్రిల్ 1 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని రకాల వసతులను కల్పించాలని నిర్వాహకులను అదనపు కలెక్టర్ ఎం.నగేశ్ ఆదేశించారు. మండలంలోని చిట్యాల మార్కెట్ యార్డులో వనపర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యాసంగి సీజన్‌లో వచ్చిన ప్రతి గింజనూ కొనుగోలు చేసేలా కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన వసతులను ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లై అసిస్టెంట్ మేనేజర్ బాలునాయక్, సహకార శాఖ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఏఈవో అహల్య, పీఏసీసీఎస్ సీఈవో గోపాల్ ,సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న అదనపుకలె క్టర్ నగేశ్

బార్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణస్వీకారం

గద్వాల అర్బన్, ఏప్రిల్ 1 : జిల్లా బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గత నెలలో ఏర్పాటు కాగా ఎన్నికల ప్రధాన అధికారి కేఎండీ ఇస్మాయిల్ అధ్వర్యంలో సోమవారం కార్యవర్గం ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ కమిటీని బార్ అసోసియేషన్ సభ్యులు శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు రఘురాంరెడ్డి, సెక్రటరీ షఫీవుల్లా, సీనియర్ న్యాయవాదులు మనోహర్, విజయ్ కుమార్, ఖాజామైనుద్దీన్ తదితరులు ఉన్నారు.

విగ్రహాలకు రంగులు వేయాలి

అయిజ, ఏప్రిల్ 1: పట్టణంలోని మహనీయుల విగ్రహాలకు రంగులు వేయాలని మున్సిపల్ ఏఈ గోపాల్‌ను ప్రజా సంఘాల నాయకులు కోరారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏఈని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈనెల 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఈనెల 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ అధికారులు రంగులు వేయడంతోపాటు ప్రభుత్వ పరంగా జయంతి వేడుకలను నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఆంజనేయులు, సుధాకర్‌గౌడ్, అంజిబాబు, శేఖర్ బాబు, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చలి వేంద్రం ప్రారంభం

కొత్తకోట, ఏప్రిల్ 1: పట్టణంలోని పాలెం బైపాస్ జాతీయ రహదారి సమీపంలోని ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద సోమవారం చలివేంద్రాన్ని డాక్టర్లు హరిన్‌రెడ్డి, మోహనలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిన్‌రెడ్డి మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు ఛత్రపతి శివాజీ, హిందూ వాహిణి, చుక్క భాస్కర్ అధ్వర్యంలో చలివేద్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో శ్రీ కాంత్‌యాదవ్, శివయాదవ్, కమిటీ సభ్యులు ఉన్నారు.

మద్యం పట్టివేత

ఉండవెల్లి, ఏప్రిల్ 1: మండలంలోని భైరాపురం చౌరస్తాలో ఎఫ్ఎస్‌టీ టీమ్-4 బృందం తనిఖీల్లో మద్యం పట్టుకున్న ఘటన చోటు చేసుకున్నది. ఎఫ్ఎస్‌టీ అధికారుల కథనం ప్రకారం.. మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన పరమేశ్ ఆటోలో 96బీరు, 208కాటర్ సీసాలను అలంపూర్ చౌరస్తా వైపు నుంచి బస్వాపురానికి తరలిస్తున్నాడు. ఆటోపై అనుమానం వచ్చి తనిఖీ చేయగా మద్యం ఉన్నట్లు గుర్తించి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అప్పగించినట్లు ఎఫ్ఎస్‌టీ టీమ్ అధికారులు పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రభావితం చేసే మద్యం, డబ్బు, ఇతర వస్తువులు పంపిణీని నిర్మూలించేందుకు ఎఫ్ఎస్‌టీ టీమ్ విధులు నిర్వహిస్తోందని, అలాంటి చర్యలకు పాల్పడే వ్యక్తులు గ్రామాల్లో కనిపించినట్లయితే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.50వేలకు మించి వెంట తీసుకొని వెళ్లరాదని ఎఫ్ఎస్‌టీ అధికారులు పేర్కొన్నారు.

మద్యం బాటిళ్లతోఎఫ్ ఎస్‌టీఅధి కారులు

శ్రీశైలానికి కర్ణాటక భక్తుల పాదయాత్ర

అయిజ, ఏప్రిల్ 1: జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే వేడుకలను తిలకించి శ్రీశైల భ్రమరాంబిక, మల్లికార్జునస్వామి ఆశీస్సులు పొందేందుకు కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన భక్తులు తరలివెళ్తున్నారు. కొందరు కాలినడకన, మరికొందరు వాహనాల్లో శ్రీగిరి క్షేత్రానికి చేరుకుంటున్నారు.కర్ణాటక నుంచి గట్టు, అయిజ, శాంతినగర్, అలంపూర్ సమీపంలోని తుంగభద్ర నది మీదుగా కర్నూల్ జిల్లాలోని నంది కొట్కూర్, ఆత్మకూర్, వెంకటాపూర్‌కు చేరుకుని అక్కడి నుంచి నల్లమల అటవీ ప్రాంతం మీదుగా శ్రీశైలం చేరుకుంటున్నారు. సోమవారం అయిజ పట్టణం మీదుగా శ్రీశైలానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.

పాదయాత్రికులకు అల్పాహారం

వడ్డేపల్లి, ఏప్రిల్ 1: కర్ణాటక, బీజాపూర్, మహారాష్ట్ర నుంచి శ్రీశైలం వెళ్తున్న పాదయాత్రికులకు శాంతినగర్‌లోని దాతలు అల్పాహారం ఏర్పాటు చేశార